పెద్దపల్లి : మొక్కనాటుతున్న దాసరి ఉష, బీఆర్ఎస్ నాయకులు


ఓదెల: ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం వద్ద కేక్ కట్ బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం : ధర్మారంలో కేక్ కట్ బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : కేక్ కట్ బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్ రూరల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పండుగలా.. పుట్టిన రోజు

జూలపల్లి : జూలపల్లిలో కేక్ కట్ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు

- ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే
- కేకులు కోసి స్వీట్లు పంచిన నాయకులు, ప్రజలు
- ఊరూరా వృక్షార్చన, విస్తృతంగా సేవా కార్యక్రమాలు

ఉద్యమనేత, అభివృద్ధి ప్రదాత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే అంబరాన్నంటింది. సామాజిక సేవ వెల్లువెత్తింది. మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు వృక్షార్చన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా విరివిగా మొక్కలు నాటారు. కేకులు కోసి స్వీట్లు పంపిణీ చేసి, 'హ్యాపీ బర్త్ డే.. కేసీఆర్ సర్'.. అంటూ నినదించారు. జననేత నూరేళ్లు వర్ధిల్లాలంటూ ఆకాంక్షించారు. ఇదే సమయంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేశారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

ముత్తారం : కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, ఫిబ్రవరి17: పెద్దపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయలో వృక్షార్చన, రక్తదాన శిబిరం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఉప్పు రాజ్ కుమార్, లైసెట్టి బిక్షపతి, గుండేటి మధు యాదవ్, జక్కుల శ్రీకాంత్, డీ శ్రీనివాస్, నెత్తెట్ల సతీశ్, బొంకూరి నిఖిల్, టీ వెంకటేశ్, మెట్టు సమ్మయ్య గౌడ్, గుండేటి మహేందర్, ఎం ప్రశాంత్, పీ శ్రీనివాస రెడ్డి, మహమ్మద్ అబూమియా, కాంతాల వీరయ్య, జీ మహేశ్ రక్తదానం చేశారు. వేడుకల్లో పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, పెద్దపల్లి మండల ఇన్‌చార్జి బండారి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కొయ్యడ సతీష్, పూదరి చంద్రశేఖర్, మొబిన్, ఈశ్వర్, వెన్నం రవీందర్, పల్లె మధు, పీ లక్ష్మణ్, లవన్ కుమార్, నిఖిల్, అఖిల్, నాగరాజు, నటరాజ్, లక్ష్మణ్, మహేష్, మనోజ్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్‌పై బీఆర్ఎస్ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ చేశారు.

బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు రూ. 5వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం పాఠశాల నిర్వాహకులకు, ఉష అనచరులు రూ. 5వేలు అందజేశారు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి బొల్లం భూమేశ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 101 మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి ఇక్కడ ప్రజల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, సలేంద్ర రాములు యాదవ్, కల్వల రవి, గుర్రం సంపత్, కల్వల గోపాల్, శ్రీనివాస్, కల్వల రవి, భూమేశ్, దొడ్డి అశోక్, భీరం రవి, చిట్టవేని వినీత్ యాదవ్, పల్లె రాకేష్ రవి పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 17: పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. నాయకులు గాండ్ల వెంకన్న పటేల్, మేకల రాజేశం యాదవ్, పందిల్ల లక్ష్మణ్, దామ సదయ్య, పుల్లూరి స్వామి, పుల్లూరి శ్రీనివాస్, సోగాల శ్రీనివాస్, నడిగొట్టు రాయలింగు, కాసర్ల రాము పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 17: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ గంట రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు ఆరెల్లి మొండయ్యగౌడ్, కనికిరెడ్డి సతీశ్, రౌతు జలపతి, మద్దెల శ్రీనివాస్, పోలోజు రమేశ్, పోతగంటి రాజు, బోయ సదానందం, దేవిలాల్, పోశెట్టి, రమేశ్, రాజు, కుమారస్వామి, మొగిలి, వెంటకస్వామి, స్వామి, రవి పాల్గొన్నారు.

జూలపల్లి, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విశారపు వెంకటేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు మేచినేని సంతోష్ రావు, తమ్మడపేని మల్లేశం, లాల్‌మహ్మద్, పొట్టాల మల్లేశం, గొడిశెల రవి, అంకూస్, నాడెం శ్రీధర్, కొత్త శ్రీధర్, కన్నం రమేశ్, తొగరు శ్రీనివాస్, పొలగాని సతీశ్, మెండె తిరుపతి, చొప్పరి శేఖర్, లంక తిరుపతి, ర్యాకం భాస్కర్, లక్కాకుల శ్రీనివాస్, కొప్పుల శ్రీధర్, కొప్పుల అభిజిత్, ఎక్కిరాల స్వామి పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు నిదానపురం దేవయ్య,మాదాసి రాంచంద్రం, కామిడి వెంకట్ రెడ్డి, పుప్పాల నాగార్జున రావు, బైరం రమేశ్, గోనె శ్యాం, బండ రవీందర్‌రెడ్డి, జక్కె రవీందర్, కనుకయ్య, నరెడ్ల సదయ్య, సారంగపాణి, తాత సాయికిరణ్, ఉయ్యాల ఓదెలు, మొగిళి తరుపతి, సాగర్‌రెడ్డి, గొడుగు మల్లయ్య, సాంబశివ రావు, కదురు సతీశ్, కృష్ణారెడి ఉన్నారు.

ధర్మారం,ఫిబ్రవరి17:ధర్మార మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ అక్షరాకృతిలో ప్రత్యేకంగా కేక్ ఏర్పాటు తయారు చేయించారు. నందిమేడారం, పత్తిపాక ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బల రాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, సీనియర్ నాయకులు పూస్కూరు జితేందర్ రావు, పూస్కూరు రామారావు కేక్ కట్ చేశారు. అనంతరం సంజీవని దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ సామంతుల రాజ మల్లయ్య,ఆర్‌బీఎస్ మండల మాజీ కన్వీనర్ పాకాల రాజయ్య, నాయకులు తుమ్మల రాంబాబు ,మిట్ట తిరుపతి, దాడి సదయ్య, ఎండీ రఫీ, ఆవుల లత, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, దేవి నళినీకాంత్, దేవి వంశీ కృష్ణ,గుజ్జేటి కనకలక్ష్మి, నందాల మల్లేశం, కాంపెల్లి చంద్రశేఖర్, గుర్రం తిరుపతి, కొత్త మోహన్, గంధం తిరుపతి,దేవి రాజేందర్, ఎండీ ఆజం బాబా, బొలిశెట్టి సుధాకర్, పంజాల శ్రీనివాస్ మానుపాటి సాగర్, దేవి రేణుక, నెల్లి విజయ, కాంపెల్లి అపర్ణ, మార్క సంధ్య, ఈర్ల అనిత, మర్రి మమత పాల్గొన్నారు.

ఎలిగేడు,ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ స్రవంతిమోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు రాచర్ల కొండయ్య, కుమార్, నాయకులు, బద్దం తిరుపతి రెడ్డి, కాంపెల్లి బాపయ్య, న్యాతరి పోచాలు, వినోద్, బాసంపెల్లి రాజేశ్, బంగ్లా శీను, నరేశ్, కనకయ్య పాల్గొన్నారు.

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : సుల్తానాబాద్‌లో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సూరశ్యాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. చిన్నకల్వలలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం భూమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. పటాకులు కాల్చారు. తొగర్రాయితో పాటు పలు గ్రామాల్లో వేడుకలు జరిపారు.మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్ గౌడ్, నాయకులు గండి శ్రీనివాస్ గౌడ్, బొంగోని కుమార్, ఏరుకొండ తిరుపతి, బండి తిరుపతి, గుర్రం శ్రీనివాస్, ఎనగందుల అనిల్, కల్వల రాజేశం, కల్వల చంద్రయ్య, గుర్రం సాయి వంశీ ఉన్నారు.

రామగుండం నియోజకవర్గంలో...

గోదావరిఖని/ఫర్టిలైజర్‌సిటీ/కోల్‌సిటీ/జ్యోతినగర్/యైటింక్లయిన్‌కాలనీ/ పాలకుర్తి, ఫిబ్రవరి 17: టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ నూను కొమురయ్య, నాయకులు కేక్ కట్ చేశారు. ఇక్కడ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, ఎల్ వెంకటేశ్, మొదుంపల్లి రాజేశం దూట శేషగిరి, చెలుకలపల్లి శ్రీనివాస్, కొండ్ర అంజయ్య, వాసర్ల జోసఫ్, కొయ్యడ రమేశ్, జనగామ మల్లేశ్, ఉప్పులేటి తిరుపతి, బొగ్గల సాయి, పుప్పాల రవీందర్, చంద్రు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, దాసరి మొగిళి, బొడ్డు రమేశ్, తరుణ్, ప్రదీప్‌కుమార్, కళాధర్‌రెడ్డి గడ్డి శ్రీనివాస్, మార్క వెంకటస్వామి, కిరణ్, మురళి, శ్రీశైలం, దేవేందర్, అనురాజ్, మల్లారెడ్డి, కుమార్, శ్రావణ్, బండ కృష్ణ, కోటి లింగం, సురేశ్ ఉన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కౌశిక లత ఆధ్వర్యంలో అమ్మపరివార్ ఆశ్రమంలో కేకట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు రాకం లతాదామోదర్, బక్కి రాజ కుమారి కిషన్, జోసఫ్, పున్నం శశికుమార్, కుమార్, కౌశిక భరత్, రాంబాబు, రాజు, తిరుపతి, రాజు, నిమ్మ రాజుల రవి, సంధ్య, స్వప్న, లక్ష్మి, జాగృతి నాయకులు తోట హరీశ్‌గౌడ్, మున్న, క్రాంతి, సాగర్, మహేశ్, శ్యామ్ ఉన్నారు. తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య నాయకుడు తోట హరీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాలలో వేడుకలు నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకురాలు కౌశికలత పాల్గొని కేక్‌కట్ చేశారు. అనంతరం మొక్క నాటారు. ఇక్కడ జాగృతి నాయకులు బొగ్గుల సాయి, కృష్ణ, మురళి, సట్టా అక్షయ్, మున్న, కొయ్యల అరవింద్, వర్షిత్, ఉన్నారు. బీఆర్ఎస్ నాయకుడు నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని రమేశ్ నగర్‌లో పారిశుధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మాజీ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, చెల్కలపల్లి శ్రీనివాస్, అక్షర మల్లేశ్, కోడి రామకృష్ణ, శ్రవణ్, శ్రీధర్, తిరుపతి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. 20వ డివిజన్ రామగుండంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో తబితా ఆశ్రమంలో కేక్‌కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆశ్రమం గార్డెన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ నాయకులు ఎస్‌కే బాబూమియా, ఉప్పరి లక్ష్మణ్, కేకే స్వామి, ఎస్‌కే ఇర్ఫాన్, కే కోమల, శివరాత్రి గంగాధర్, మాడిశెట్టి రవి, అతారుద్దీన్, బదావత్ సారయ్య, వేణుగోపాల్, జస్వంత్, ఎల్లన్న, సుబ్రహ్మణ్యం, ప్రశాంత్ ఉన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు కౌశికహరి ఆధ్వర్యంలో నాయకులు ఈసాలతక్కళ్లపల్లి సమ్మక్క గద్దెల వద్ద సారే కావాలి, మీరే రావాలి అనే పోస్టర్ విడుద చేశారు.అనంతరం కేక్‌కట్‌చేశారు. కౌశికలత ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ ఆడి కేక్‌కట్‌చేశారు. కేశోరాం కాంట్రాక్టు కార్మికులు కర్మాగారం ఎదుట కేక్‌కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కన్నాల గ్రామశాఖ ఆధ్యక్షుడు ఖాదర్‌పాషా ఆధ్వర్యంలో చౌరస్తాలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీఎర్రంస్వామి, నాయకులు ముల్కల కొమురయ్య, అల్లం రాజయ్య, మద్దికుంట శంకర్, ఎంఏ అతీక్, బండారి శ్రీవాణి, మాదాసు శ్రీనివాస్, బత్తిని సతీశ్ గౌడ్, బండిశ్రీను, చింతల సత్యనారాయణ, వేల్పుల పున్నంసాగర్, పెద్దపల్లి నాగరాజు, సందవేనిరాజయ్య, తీగల తిరుపతి, సాదిక్, ప్రసాద్,డాక్టర్‌రాజు, కొండకుమార్, తాటిపాముల లక్ష్మయ్య, సర్వర్‌బేగ్, కన్నం నర్సయ్య, తగురం సతీష్, రజియాబేగం, బూర్లశ్రీహరి పాల్గొన్నారు. యైటింక్లయిన్ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ మందల కిషన్ రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో దాసరి బాలరాజు, రాంచందర్, గోపాల్‌రావు, సతీశ్, సంపత్, టీ కుమార్, స్వరూప, రోజారాణి, మధు, సురేశ్, చంద్రమౌళి, టీబీజీకేఎస్ నాయకులు బేతి చంద్రయ్య, సురేందర్, ముస్కుల అనిల్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, శశాంక్, లింగారెడ్డి, కొమురయ్య, రాములు, నరేష్, కమలాకర్, రత్నాకర్ రెడ్డి, రాజు, తిరుపతి, రవి పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ : పండ్లుపంపిణీ చేస్తున్న కోరుకంటి చందర్

పాలకుర్తి : ఈసాలతక్కళ్లపల్లిలో జన్మదిన వేడుకల్లో కౌశికలత,మహిళలు

యైటింక్లయిన్ కాలనీ : కేక్ తినిపించుకుంటున్న నాయకులు

గోదావరిఖని : స్వీట్లు తినిపించుకుంటున్న టీబీజీకేఎస్ నాయకులు

కోల్‌సిటీ : పారిశుధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేస్తున్న నాయకులు

మంథని నియోజకవర్గంలో

రామగిరి, ఫిబ్రవరి 17 : సెంటినరీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య, మహిళా అధ్యక్షురాలు ఆశా కుమారి, మాజీ వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, నాయకులు ధర్మల రాజ సంపత్, సదానందం, బత్తిని ప్రశాంత్, గౌతం శంకరయ్య, తిరుపతి, దేవ శ్రీనివాస్, గాజుల ప్రసాద్, రొడ్డ శ్రీను, యాకుబ్, అనిల్‌కుమార్, ఉదయ్, మైదం సతీష్, గుండం రవి, మైదం స్వప్న, అశ్విని, స్వాతి తదితరులు పాల్గొన్నారు. కల్వచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జాపతి శేఖర్, బూరుగు రాజు, బొంకూరు పోచం, కొలిపాక సత్తయ్య, మల్యాల మోహన్, మెట్టు కిష్టయ్య, గంట తిరుపతి, ఒడితల రవి, చిందం శ్రీనివాస్, రేండ్ల రమణయ్య, పరశురాం, బూడిద సదానందం పాల్గొన్నారు.

ముత్తారం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటంతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, నాయకులు తాత బాలు, అలువోజ రవీందర్, శేరు స్వామి, నరెడ్ల రమేశ్, సదానంద బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 17:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. దవాఖాన ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, నాయకులు రాచకొండ రవి, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, దండె కిషన్, బొల్లపల్లి శంకర్ గౌడ్, బైరి అంజయ్య, కుంభం శ్రీనివాస్, సుధాకర్, ఆకుల రమేశ్, తోట రాజ్‌కుమార్, రామ్మూర్తి, సాన సురేశ్ పాల్గొన్నారు. కమాన్‌పూర్‌లోని కేశవ గార్డెన్‌లో సదరం ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని 9 జీపీల పరిధిలోని 17 మంది నిరుపేద మహిళలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతోపాటు 17 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు రూ.48,450 విలువైన సరకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతకుముందు నిరుపేద మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి సగేశ్, చిప్పకర్తి అరవింద్, దండె తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వరప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, కామ సంతోష్, ప్రశాంత్, జంగపల్లి లక్ష్మణ్, మహిళలు పాల్గొన్నారు.

రామగిరి : కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్ : పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న సదరం ఫౌండేషన్ బాధ్యులు

ఎలిగేడు: కేక్ కట్ చేస్తున్న నాయకులు

పెద్దపల్లి రూరల్: బ్రాహ్మణపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


రామగిరి : టీబీజీకేఎస్ కార్యాలయంలో వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

ఎఫ్ఆర్ఎస్‌తో ప్రతి విద్యార్థికి హాజరు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 17 : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ అటెండెన్స్)తో హాజరు నమోదు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలికల హాజరు శాతం, మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థినులకు అందిస్తున్న బోధన తీరు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు, పని చేసే ఉపాధ్యాయులందరి హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా వేసిన తర్వాత, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్‌లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బిల్లులు త్వరగా జనరేట్ చేసి చెల్లింపులు జరిపించేందుకు కూడా ఎఫ్ఆర్ఎస్ హాజరు పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులపై శ్రద్ధ చూపుతూ నాణ్యమైన విద్యనందించాలన్నారు. రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఈవో మాధవి, ఎంఈవో సురేందర్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ మల్లేశం, హెచ్ఎం అరుణ తదితరులున్నారు.

ఫేషియల్ అటెండెన్స్ పరిశీలిస్తున్న కలెక్టర్

గైర్హాజరైన ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 17 : జిల్లాలో ఇటీవల మూడు విడుతల్లో నిర్వహించిన ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు గైర్హాజరైన విద్యార్థులకు మంగళవారం నుంచి శనివారం వరకు పెద్దపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్, వొకేషనల్ గ్రూప్‌లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలోని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం మరోసారి అందిస్తున్న అవకాశాన్ని గైర్హాజరైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి కల్పన కోరారు.

ట్రినిటీ కళాశాలకు అటానమస్ హోదా

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 17 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలకు జేఎన్టీయూ (జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ) నుంచి ఐదు సంవత్సరాల అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదా కల్పిస్తూ అనుమతి మంజూరు చేసింది. సోమవారం కళాశాలలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణి గణేశ్ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి కృషి ఫలితంగానే ట్రినిటీ విద్యాసంస్థలు రాష్ట్రంలోనే ఉన్నతస్థాయిలో నిలుస్తున్నాయని అన్నారు. అటానమస్ గుర్తింపుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సురేశ్, చొప్పరి వంశీ, రాజిరెడ్డి, డాక్టర్ నటరాజన్, డాక్టర్ ఆరి ఫరాఫత్, ప్రభాకర్, స్వాతి, డాక్టర్ అంబికా, డాక్టర్ రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న డైరెక్టర్ అశోక్, ప్రిన్సిపాల్

ఖని దవాఖానను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 17: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానను సోమ వారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారికి అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో డాక్టర్లు లేకపోవడంతో వైద్యసేవల ఆలస్యం, మందుల కొరతతో రోగులు పడుతున్న ఇబ్బందులను పరిశీలించిన ఎమ్మెల్యే దవాఖాన పరిస్థితిపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మధూకర్

రామగిరి ఫిబ్రవరి 17 :